www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 23 డిసెంబర్ 2024

బాధితులకు సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి - ఆచంట

కొడమంచిలి గ్రామానికి చెందిన నెక్కంటి సూర్యకుమారి ఇటీవల అనారోగ్యం బారిన పడటంతో ఆమె వైద్య నిమిత్తం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ రూ.లక్షా ఇరవై ఐదు వేలు, నున్నపోయిన నాగరాజుకి రూ.44 వేలు చెక్కులను ఆదివారం కొమ్ముచిక్కాలలో నియోజకవర్గ ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిలుకూరి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, రమణ, రామకృష్ణ, ఆనందరావు ఉన్నారు.



బాధితులకు చెక్కులను అందజేస్తున్న పితాని

స్క్రీనింగ్‌లో క్యాన్సర్ అనుమానితులు..!

- వైద్య ఆరోగ్యశాఖ ఇంటింటా సర్వేలో దడ పుట్టిస్తున్న కేసులు
- ఏలూరు జిల్లాలో 2.24 లక్షల మంది సర్వేలో 1,912 మంది అనుమానితులు
- రాష్ట్రంలో అనుమానిత కేసుల్లో మూడోస్థానంలో ఏలూరు జిల్లా
- పశ్చిమలో లక్షా 29 వేల మంది సర్వేలో 1,145 అనుమానిత కేసులు
- ఇతర పరీక్షలు నిర్వహణ తర్వాత వ్యాధి నిర్ధారణ
- షుగర్, బిపి అత్యధిక కేసులు నిర్ధారణ
- మరో ఆరు నెలలపాటు సాగనున్న సర్వే



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వైద్య ఆరోగ్య శాఖ ఇంటింటా నిర్వహిస్తున్న సర్వేలో క్యాన్సర్ అనుమానిత కేసులు పెద్దసంఖ్యలో నమోదవుతున్నాయి. సర్వే చేస్తున్న శాంపిల్స్‌లో ఒక శాతానికిపైగా క్యాన్సర్ అనుమానిత కేసులు ఉండటం గమనార్హం. షుగర్, బిపి కేసులు సైతం పెద్దఎత్తున ఉన్నట్లు స్క్రీనింగ్‌లో బయటపడుతున్నాయి. స్క్రీనింగ్‌లో కేన్సర్ అనుమానిత కేసుల్లో ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే మూడో స్థానంలో ఉండటం ఆందోళన కల్గిస్తోంది. మారిన జీవన శైలి కారణంగానే క్యాన్సర్ కేసులు పెరుగుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రజలు తమ జీవన శైలిలో మార్పులు చేసుకోకపోతే క్యాన్సర్ మరింత విజృంభించే ప్రమాదం పొంచి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. క్యాన్సర్ కేసులను ప్రాథమిక దశలో గుర్తించేందుకు ప్రభుత్వం ఇంటింటా సర్వే చేపట్టింది. నవంబర్ 14న ఈ సర్వే మొదలైంది. ఏలూరు జిల్లాలో 76 పిహెచ్‌సి, యుపిహెచ్‌సిల పరిధిలో 605 బృందాలు ఈ సర్వే నిర్వహిస్తుండగా పశ్చిమగోదావరి జిల్లాలో 52 పిహెచ్‌సి, యుపిహెచ్‌సిల పరిధిలో 365 బృందాలు ఈ సర్వే నిర్వహిస్తున్నాయి. ఏలూరు జిల్లాలో 16.14 లక్షల మంది జనాభా ఉంది. నవంబర్ 14 నుంచి ఇప్పటి వరకూ జిల్లావ్యాప్తంగా మొత్తం 2,02445 మందిని వైద్యఆరోగ్యశాఖ బృందాలు స్క్రీనింగ్ చేశాయి. ఈ సర్వేలో ఓరల్ క్యాన్సర్ అనుమానిత కేసులు 693, బ్రెస్ట్ క్యాన్సర్ అనుమానితులు 578, సర్వేకల్ క్యాన్సర్ అనుమానితులు 641 మొత్తం 1,912 అనుమానిత కేసులు నమోదయ్యాయి. స్క్రీనింగ్ జరిగిన సంఖ్యలో క్యాన్సర్ అనుమానితుల సంఖ్య 1.05 శాతంగా ఉంది. రాష్ట్రవ్యాపంగా ఏలూరు జిల్లా క్యాన్సర్ అనుమానిత కేసుల సంఖ్యలో మూడో స్థానంలో ఉండటం ఆందోళన కల్గించే అంశంగా చెప్పొచ్చు. క్యాన్సర్ నిర్ధారణ రోగుల సంఖ్య 225గా తేలింది. హైపర్ టెన్షన్ నిర్ధారణ కేసులు 35,359, సుగర్ వ్యాధి నిర్ధారణ కేసులు 27,662గా తేలాయి. పశ్చిమగోదావరి జిల్లాలో 14 లక్షలకుపైగా జనాభా ఉండగా ఇప్పటి వరకూ లక్షా 29 వేల మందిని వైద్యఆరోగ్యశాఖ బృందాలు స్క్రీనింగ్ చేశాయి. ఈ సర్వేలో ఓరల్ క్యాన్సర్ అనుమానిత కేసులు 440, బ్రెస్ట్ క్యాన్సర్ అనుమానితులు 298, సర్వకేల్ క్యాన్సర్ అనుమానిత కేసులు 407 మొత్తం 1,145గా నమోదయ్యాయి. షుగర్ కేసులు 13,093, బిపి కేసులు 10,439గా తేలాయి. క్యాన్సర్ అనుమానిత కేసులు ఎక్కువగా నమోదవుతుండటంతో వైద్యఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.

అనుమానితులకు పరీక్షలపై ప్రత్యేక చర్యలు

క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్నవారిని ముందుగా పిహెచ్‌సి వైద్యులు ప్రత్యేకంగా మరిన్ని పరీక్షలు చేస్తారు. వారికి అనుమానం వస్తే ప్రత్యేక ఓపి కింద పింక్ స్లిప్ ఇస్తారు. ఈ స్లిప్ తీసుకున్నవారు రాజమండ్రి, ఏలూరు, మచిలీపటం, విజయవాడ జిజిహెచ్ ఆసుపత్రుల్లో ఎక్కడికైనా వెళ్లాల్సి ఉంటుంది. ఈ ఆసుపత్రుల్లో దీనికోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ప్రతి ఆసుపత్రిలో విఐపి వార్డు తరహాలో రూమ్ నెంబర్ 222 ఏర్పాటు చేసినట్లు వైద్య ఆరోగ్య శాఖాధికారులు చెబుతున్నారు. జిజిహెచ్‌లో రోజువారీ ఓపి రోగులతో సంబంధం లేకుండా పింక్ స్లిప్ ఇచ్చిన వారిని నేరుగా తీసుకువెళ్లి సంబంధిత వార్డులో ప్రత్యేకంగా పరీక్షలు చేస్తారు. అవసరమైతే బయాప్సీ పరీక్షలు నిర్వహిస్తారు. ఒకవేళ క్యాన్సర్ నిర్ధారణ అయితే అంకాలజీ విభాగానికి పంపిస్తారు. ఈ పరీక్షలు, వైద్యం అంతా ఉచితంగా ప్రభుత్వం చేస్తోంది. దీనిపై అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రెండు జిల్లాల్లో క్యాన్సర్ అనుమానిత కేసుల నమోదుపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రజల్లో ఆరోగ్యంపై పూర్తి అవగాహన కల్పిస్తేనే రోగాలకు చెక్‌పెట్టే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముందస్తుగా క్యాన్సర్ లక్షణాలను గుర్తించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందనే అభిప్రాయం జనంలో నెలకొంది. ఈ సర్వే ఇంకా ఆరు నెలలపాటు జరగనుంది. ప్రతి ఇంటిలోనూ ఈ స్క్రీనింగ్ జరగనుంది.

ఏలూరు జిల్లాలో స్క్రీనింగ్ వివరాలు

జిల్లా జనాభా: 16,74,079
స్క్రీనింగ్ చేసిన వారు: 2,02,2445 మంది
ఓరల్ క్యాన్సర్ నిర్ధారణ: 45, అనుమానితులు: 693
బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ: 103, అనుమానితులు: 578
సర్వేకల్ క్యాన్సర్ నిర్ధారణ: 77, అనుమానితులు: 641
బిపి కేసుల నిర్ధారణ: 35,359, అనుమానితులు: 23,421
షుగర్ కేసుల నిర్ధారణ: 27,662, అనుమానితులు: 29,350

పశ్చిమగోదావరి జిల్లాలో స్క్రీనింగ్ వివరాలు

మొత్తం జనాభా 14 లక్షలకుపైగా
స్క్రీనింగ్ చేసిన వారు: లక్షా 29 వేలు
ఓరల్ క్యాన్సర్ అనుమానితులు: 440
బ్రెస్ట్ క్యాన్సర్ అనుమానితులు: 298
సర్వేకల్ క్యాన్సర్ అనుమానితులు: 407
షుగర్ కేసులు: 13,093
బిపి కేసులు: 10,439

వీడని చిక్కుముడి..!

కొనసాగుతున్న డెడ్‌బాడీ డోర్ డెలివరీ కేసు దర్యాప్తు

శ్రీధర్‌వర్మ ఆచూకీ కోసం ముమ్మర గాలింపు

ప్రజాశక్తి - ఉండి

డెడ్‌బాడీ డోర్ డెలివరీ కేసు చిక్కుముడి ఇంకా వీడలేదు. ఈ కేసు దర్యాప్తులో పోలీసులు తలమునకలయ్యారు. డెడ్‌బాడీ వచ్చిన యండగండతోపాటు సాగిపాడు, ఉణుదుర్రు తదితర ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికే డెడ్‌బాడీ ఎవరిదనేది తేలకపోవడంతో పోలీసులకు ఈ కేసు పెనుసవాలుగా మారింది. అదే సమయంలో డెడ్‌బాడీ వచ్చిన ఇంటి యజమాని ముదునూరి రంగరాజు చిన్న అల్లుడు శ్రీధర్‌వర్మ ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. జిల్లాలోని కీలకమైన పోలీసు అధికారులంతా ఈ కేసు దర్యాప్తులో నిమగ్నమయ్యారు. ఇదే క్రమంలో రంగరాజు కుటుంబీకులు కేసు దర్యాప్తులో పూర్తి వివరాలు వెల్లడించడం లేదని తెలుస్తోంది. చిన్నఅల్లుడు మంచోడే అని తొలుత చెప్పారని, తర్వాత గ్రామంలో తెలిసిన వివరాల ఆధారంగా మరోసారి విచారించగా ఆస్తి తగాదాలు జరుగుతున్నట్లు తెలిపారని సమాచారం. డెడ్‌బాడీ వచ్చే రోజు కూడా శ్రీధర్‌వర్మ రంగరాజు కుటుంబీకులతో గొడవ పడ్డాడని, తనకు అప్పులు ఉన్నాయని, అప్పు రూ.కోటీ 50 లక్షలు ఇవ్వాలని వేధించేవాడని తెలిసింది. డెడ్‌బాడీ చూసిన తర్వాత కొద్దిసేపటికే శ్రీధర్‌వర్మ అదృశ్యం కావడంతో అందరి దృష్టి ఆయనపైనే ఉంది. అలాగే ఆస్తి పంపకాల విషయంలో రంగరాజు కుమార్తెలు సాగి తులసి, చేకూరి రేవతి మధ్య కూడా గొడవలయ్యేవని సమాచారం. ఇక శ్రీధర్‌వర్మ యండగండి ఎప్పుడొచ్చినా హెల్మెట్ ధరించే ఉండేవాడని, ఇంటి నుంచి బయటకి రావడం కూడా హెల్మెట్‌తోనే వచ్చేవాడని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఆయన గురించి పెద్దగా తమకు తెలియదని, ఆస్తి కోసం గొడవలు జరుగుతున్నట్లు కుటుంబీకుల ద్వారా మాత్రమే తెలిసిందని చెబుతున్నారు. ఇదిలా ఉండగా యండగండి పరిసర ప్రాంతాల్లో ఆచంట ఎస్ఐ వెంకటరమణ, ఉండి ఎస్ఐ మహ్మద్ నసీరుల్లా బృందాలు ఆదివారం గాలింపు నిర్వహించాయి.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

సిపిఎం ఆధ్వర్యాన నిరసన

నిరసన తెలుపుతున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి - పెంటపాడు

అంబేద్కర్‌ను కించపరిచిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం నిరసన తెలిపారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ సిరపరపు రంగారావు, నేతలు చిర్ల పుల్లారెడ్డి, బంకురు నాగేశ్వరరావు మాట్లాడారు. అమిత్‌షా వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, దీనిపై ప్రధాని మోడీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పెనగంటి దుర్గా, దత్తు రాము, బర్ల బాలాజీ, పూడి బాలాజీ, మాదాసు రాజు, సిద్ధిరెడ్డి శేషు, తెర్లి రాజేష్, చిటికెన కొండలరావు, శివాజీ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్‌లో మెరుగైన వైద్యం

ప్రతి జిల్లాలో నెలకు 40 వేల నుంచి 50 వేల మందికి ఓపిలో చికిత్స

కీళ్ల నొప్పులు, చర్మ, మహిళా సమస్యల బాధితులు అధికం

వైద్య సేవల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి

ఆయుష్ జోన్-2 ఏలూరు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బి.కల్పనా కటాక్షం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఆయుష్ వైద్యశాఖ పరిధిలో మెరుగైన సేవలందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయని, ఆయుర్వేదం, యునానీ, హోమియో వైద్య సేవలవైపు జనం ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని ఆ శాఖ జోన్-2 ఏలూరు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బి.కల్పనా కటాక్షం తెలిపారు. ప్రజాశక్తి నిర్వహించిన ముఖాముఖిలో ఆమె మాట్లాడారు. ఆయుష్ పరిధిలో వైద్యసేవలు పొందే రోగుల సంఖ్య పెరుగుతుందని, ప్రతినెలా ఓపి సంఖ్య పెరుగుతుండటమే అందుకు నిదర్శనమని విభజిత ఎనిమిది జిల్లాలకు చెందిన రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు. ఎనిమిది జిల్లాల పరిధిలో ఎన్ని ఆసుపత్రులు ఉన్నాయి, ఎంతమంది సిబ్బంది సేవలందిస్తున్నారు, ఏయే సమస్యలు ఉన్నవారు ఎక్కువగా ఆయుష్ ఆసుపత్రులకు వస్తున్నారు, ఆయుష్‌లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇటీవల కాలంలో తీసుకున్న చర్యలు ఏమిటీ వంటి పలు ప్రశ్నలకు ఆమె సమాధానాలిచ్చారు.

ప్రశ్న: ఏలూరు రీజనల్ పరిధిలో ఏయే జిల్లాలు ఉన్నాయి. వాటి పరిధిలో ఎన్ని డిస్పెన్షరీల్లో వైద్య సేవలు అందుతున్నాయి?

ఆర్‌డిడి: అల్లూరి సీతారామరాజు జిల్లా, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలు మొత్తం ఏడు ఆయుష్‌శాఖ రీజనల్ పరిధిలో ఉన్నాయి. ఈ జిల్లాల పరిధిలో మొత్తం 114 డిస్పెన్షరీల్లో వైద్యసేవలు అందుతున్నాయి.

ప్రశ్న: ఆయుష్ శాఖ పరిధిలో ఏయే విభాగాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు?

ఆర్‌డిడి: ఆయుష్ శాఖలో ఆయుర్వేదం, యునానీ, హోమియో వైద్యసేవలు అందుతున్నాయి. రీజనల్ పరిధిలో 88 ఆయుర్వేదం, 48 హోమియో, ఎనిమిది యునానీ డిస్పెన్షరీలు ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం మెడికల్ ఆఫీసర్లతో సహా 151 మంది వరకూ సిబ్బంది పని చేస్తున్నారు.

ప్రశ్న: ఆయుష్ శాఖలో వైద్యసేవలు మెరుగుపర్చేందుకు ప్రత్యేకంగా తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

ఆర్‌డిడి: ప్రకృతి పరిరక్షణ యాప్‌లో ఎప్పటికప్పుడు రోగుల వివరాలు అప్‌లోడ్ చేయడం జరుగుతోంది. ప్రత్యేక క్యాంపులు నిర్వహించడంతోపాటు నేషనల్ రూరల్ హెల్త్‌మిషన్ 20 డిస్పెన్షరీల్లో ప్రత్యేకంగా గుర్తించి సేవలు అందించడం జరుగుతోంది. వీటిలో పెనుగొండ, పాలకొల్లు, ధవళేశ్వరం, ముస్తాబాద్, ఉయ్యూరుల్లో నేచురోపతి వైద్యసేవలు, నగరంలో యునానీ సేవలు, పెదపాడులో హోమియో, గోకవరం, మైలవరం, మొవ్వ, పోతూనూరులో ఆయుర్వేదం వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నాం. నాడు-నేడు కింద 36 డిస్పెన్షరీల్లో ఒక్కోదానిలో రూ.మూడు లక్షలు ఖర్చు చేసి మెరుగైన సౌకర్యాలు కల్పించిన పరిస్థితి ఉంది.



ప్రశ్న: ఆయుష్ పరిధిలో యోగా తరగతులు ఏమైనా నిర్వహిస్తున్నారా?

ఆర్‌డిడి: నేచురోపతిలో యోగా చేయిస్తారు.

ప్రశ్న: ఆయుష్ డిస్పెన్షరీల్లో వైద్యులు, సిబ్బంది సరిపడా ఉన్నారా?

ఆర్‌డిడి: మెడికల్ ఆఫీసర్లు 142 మందికిగాను 72 మంది ఉన్నారు. పారా మెడికల్ సిబ్బంది 150 మందికిగాను 90 మంది ఉన్నారు. క్లాస్-4 సిబ్బంది 40 మంది వరకూ పని చేస్తున్నారు. కొత్తగా మెడికల్ ఆఫీసర్ల నియామకం జరుగుతోంది. త్వరలోనే సిబ్బంది కొరత తీరనుంది.

ప్రశ్న: ఆయుష్ వైద్యసేవలు పొందే రోగుల సంఖ్య ఎంతవరకూ ఉంది?

ఆర్‌డిడి: ఏలూరు జిల్లాలో నెలకు 40 వేల మంది రోగులు వైద్యసేవలు పొందుతున్నారు. మిగిలిన జిల్లాల్లోనూ 40 నుంచి 50 వేల మంది వరకూ వైద్యసేవలు ప్రతినెలా పొందుతున్నారు.

ప్రశ్న: ఆయుష్ డిస్పెన్షరీలకు ఎక్కువగా ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారు వస్తున్నారు?

ఆర్‌డిడి: చర్మ వ్యాధి, బలహీనత, మోకాళ్ల నొప్పులు, మహిళలకు సంబంధించిన సమస్యలు, ఆయాసం వంటి రోగాలకు సంబంధించిన వారు వస్తుంటారు.

ప్రశ్న: మందుల కొరత ఏమైనా ఉందా?

ఆర్‌డిడి: మందులకు సంబంధించి ఎటువంటి కొరతా లేదు. ప్రభుత్వం కావాల్సిన మందులు పంపిస్తోంది.

మాధవనాయుడుకు పితృవియోగం

గుండెపోటుతో ప్రతాప్‌నాయుడు మృతి

నేడు అంత్యక్రియలు



ప్రతాప్‌నాయుడు(ఫైల్)

ప్రజాశక్తి - నరసాపురం

మాజీ ఎంఎల్ఎ బండారు మాధవనాయుడు తండ్రి వీరసూర సత్య ప్రతాప్‌నాయుడు (74) ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. తన స్వగృహంలో ఉండగా గుండెపోటు రావడంతో స్థానిక వైద్యులకు చూపించి, మెరుగైన చికిత్స నిమిత్తం హుటాహుటీన విజయవాడ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. ప్రతాప్ నాయుడుకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమారుడు మాజీ ఎంఎల్ఎ బండారు మాధవనాయుడు కాగా, కుమార్తె ముత్యాల షర్మిల శేషకుమారి. ప్రతాప్‌నాయుడు సరిపల్లి గ్రామ సర్పంచిగా, నరసాపురం కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్‌గా, రుస్తుంబాద నీటిసంఘం అధ్యక్షునిగా పలు పదవులు నిర్వహించారు. పలు రాజకీయ పదవులు సైతం చేపట్టారు. ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామం సరిపల్లిలో ఉంచారు. ప్రతాప్‌నాయుడు నేత్రాలను నిడదవోలు లయన్స్ ఐ హాస్పిటల్‌కు దానం చేశారు. అంత్యక్రియలు సోమవారం ఉదయం నిర్వహించనున్నారు.



మాధవనాయుడును పరామర్శిస్తున్న షరీఫ్, నాయకర్

పలువురు నివాళి

మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ, నరసాపురం ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్, ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్, మైనార్టీ వ్యవహారాల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎమ్ఎ.షరీఫ్, మాజీ ఎంఎల్ఎ ముదునూరి ప్రసాద్‌రాజు, టిడిపి నేత పొత్తూరి రామరాజు, జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి చిన్న, నరసాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, వైస్ ఛైర్మన్ కొత్తపల్లి నాని, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మేనల్లుడు వినోద్, రాజకీయ ప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

28, 29 తేదీల్లో భీమవరం బాలోత్సవాలు

రెండో పిల్లల సంబరాల నిర్వహణకు ఏర్పాట్లు

పాల్గొనున్న కలెక్టర్ నాగరాణి, డిఇఒ నారాయణ

బాలోత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వక్తలు

ప్రజాశక్తి - భీమవరం

ఈ నెల 28, 29 తేదీల్లో చింతలపాటి బాపిరాజు మెమోరియల్ స్మారక ఉన్నత పాఠశాలలో నిర్వహించబోయే భీమవరం బాలోత్సవాలను విజయవంతం చేయాలని బాలోత్సవ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇందుకూరి ప్రసాద్‌రాజు, సిహెచ్.పట్టాభిరామయ్య పిలుపునిచ్చారు. స్థానిక పాఠశాలలో ఆదివారం బాలోత్సవ నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బాలోత్సవ బ్రోచర్, లోగోలను ఆవిష్కరిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండో పిల్లల సంబరాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లూ చేశామన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, డిఇఒ నారాయణతోపాటు ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరుకానున్న ట్లు తెలిపారు. సుమారు రెండు వేల మంది విద్యార్థులు పరిసర మండలాల నుంచి పాల్గొంటారన్నారు. 14 అంశాల్లో పోటీలను నిర్వహిస్తామన్నారు. ముఖ్యంగా క్విజ్, వ్యాసరచన, పద్యం భావం, జ్ఞాపకశక్తి పరీక్ష, మ్యాప్ డ్రాయింగ్, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, సైన్సు ఆర్ట్ ఎగ్జిబిషన్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కల్చరల్ అంశాలకు సంబంధించి చిత్రలేఖనం, విచిత్ర వేషాలు, ఏకపాత్రాభినయం, జానపద బృంద గీతాలు, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, దేశభక్తి గీతాలు వంటివి నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో నిర్వహణా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భీమవరంలో బాలోత్సవ సందడి

బాలోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మారుతీనగర్ పార్కులో బాల బాలికలు సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ డిఇఒ ఇందుకూరి ప్రసాద్‌రాజు హాజరై బాలోత్సవ ఆటలను ప్రారంభించారు. పిల్లలకు చిత్రలేఖనం, లెమన్ స్పూన్, స్టోన్ గేమ్, శాక్ రేస్ వంటి క్రీడలను నిర్వహించారు. సుమారు వంద మంది బాల బాలికలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు మారుతీనగర్ పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవా ధ్యక్షులు పావిరాల రామ్మోహన్ అధ్యక్షత వహించారు. విజేతలకు స్థానిక పెద్దలు కామన నాగేశ్వరరావు, పంపన శ్రీనివాసు, వలవల నరసింహారావు, చేకూరి నరసింహారాజు, గాదిరాజు కృష్ణంరాజు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ సభ్యులు చైతన్యప్రసాద్,శిరీష జ్యోతి, జి.రాధ, జి.ధనుష్, కె.ప్రమోద్, సూర్య, బి.గణేష్, బి.విజయ్, వరలక్ష్మి, లీల, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆటలు ఆడుతున్న విద్యార్థులు

బహుమతి అందుకుంటున్న వెంకన్నబాబు

ఉత్తమ గణిత బోధకుడిగా వెంకన్నబాబు

భీమవరం టౌన్: ఆంధ్రప్రదేశ్ మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో రాజమండ్రిలో ఆదివారం రాష్ట్రస్థాయి గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పేపర్ ప్రజెంటేషన్ పోటీలలో బీజగణిత బోధన అభ్యసనలో ఎదురయ్యే సవాళ్లు, పరిష్కార మార్గాలు అనే అంశమునకు గణిత బోధకుడు రేపాక వెంకన్నబాబుకు ఉత్తమ బహుమతి లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి డిప్యూటీ డైరెక్టర్ ఎస్.అబ్రహం చేతుల మీదుగా వెంకన్న బాబు అందుకున్నారు. ఈ సందర్భంగా అన్నాకోడేరు, డిఎన్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విఎం.నిర్మలా కుమారి, ఉపాధ్యాయులు వెంకన్నబాబుకు అభినందనలు తెలియజేశారు.

మహిళలకు చట్టాలపై అవగాహనుండాలి

ఛైర్మన్, నాల్గవ అదనపు జిల్లా జడ్జి సత్యవతి

ప్రజాశక్తి - తణుకు

చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే నేరాల సంఖ్య తగ్గుతుందని ఛైర్మెన్, నాల్గవ అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి అన్నారు. ఆదివారం ఇరగవరం, పెనుమంట్ర మండల ప్రజా పరిషత్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో జాతీయ న్యాయసేవల సంస్థ ఢిల్లీ, రాష్ట్ర న్యాయసేవల సంస్థ గుంటూరు, జిల్లా న్యాయసేవల సంస్థ ఏలూరు వారి ఆదేశాల మేరకు విధాన్ సే సమాధాన్ కార్యక్రమంలో అంగన్వాడీ, డ్వాక్రా మహిళలకు, ఆశా కార్యకర్తలకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి సత్యవతి మాట్లాడుతూ ఏమైనా సంఘటనలు జరిగితే ఎలా రక్షణ పొందాలి, యాసిడ్ అటాక్ చట్టం, మహిళలు ఆశకు పోయి సైబర్ క్రైమ్‌లలో ఇరుక్కుంటున్నారని, మెంటల్ హెల్త్ యాక్టు, లైంగిక వేధింపుల చట్టం, డొమెస్టిక్ వయోలెన్స్ చట్టం, దైనందిన జీవితంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను న్యాయసేవల సంస్థ ద్వారా ఎలా పరిష్కరించుకోవాలో తెలియజేశారు. సమస్యలు ఉన్నప్పుడు న్యాయసేవల సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కె.కృష్ణసత్యలత, పి.సాయిరామ్, ఎవి.నాగరాజు, పివిఎస్ చిరంజీవిరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూరంపూడి కామేష్, నరసాపురం ఆర్‌డిఒ దాసి రాజు, తహశీల్దార్‌లు యేలేటి రవికుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు జిల్లా జడ్జి సత్యవతి

పెదఅమిరంలో మిత్రా మెడికేర్ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి - కాళ్ల

గ్రామీణ ఆరోగ్య సంరక్షణ దృష్టితో అత్యవసర సేవలతో సహా సమగ్రమైన వైద్యం అందించేందుకు మిత్రా మెడికేర్ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎపి డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. ఉండి ఎంఎల్ఎ, ఎపి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజుతో కలిసి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జివ్వలపాలెం రోడ్డు, నిర్మల దేవి కళ్యాణ మండపం ఎదురుగా, పెదఆమిరంలో మిత్ర మెడికేర్(మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్)ను ఆదివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో భీమవరం ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు, తోట సీతామహాలక్ష్మి, కోళ్ల నాగేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని డాక్టర్ చుండూరి విక్రాంత్, డాక్టర్ చుండూరి ప్రియాంక, చుండూరి సాయిబాబు, చుండూరి మల్లేశ్వరిలకు శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ 100 పడకల ఆసుపత్రి అద్భుతమైన తాజా సాంకేతికత, అంకితమైన అన్ని అత్యున్నత ప్రమాణాలు రోగుల సేవలను అందించడానికి సిద్ధంగా వున్న మిత్ర మెడికేర్ భీమవరంలో నెలకొల్పారని యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. డాక్టర్ చుండూరి సాయిబాబు మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు ఎలాంటి వైద్య అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. డాక్టర్ చుండూరి విక్రాంత్ మాట్లాడుతూ హాస్పిటల్ ప్రారంభం సందర్భంగా ఈనెల 27వ తేదీన పదివేల రూపాయల విలువగల లివర్ టెస్ట్(ఫైబ్రో స్కాన్ టెస్ట్)ను కేవలం రూ.500లకే ఒక్కరోజు నిర్వహిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని భీమవరం పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు. అనంతరం యాజమాన్యం ప్రత్యేక అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్, డాక్టర్ విజయబాబు, డాక్టర్ పిఆర్‌కె.వర్మ, డాక్టర్ విజయబాబు, డాక్టర్ చిడే సత్యనారాయణ, డాక్టర్ బివి రావు, డాక్టర్ సందీప్, డాక్టర్ శ్వేత, హెచ్ఆర్.రామ్ చరణ్, బిజినెస్ హెడ్ భగవాన్ పాల్గొన్నారు.



మిత్రా మెడికేర్ హాస్పిటల్‌ని ప్రారంభిస్తున్న కలెక్టర్, స్పీకర్

ఛాంబర్ ప్రధాన కార్యదర్శిగా నాగేంద్ర కుమార్

పాలకొల్లు : ప్రతిష్టాత్మక పాలకొల్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రధాన కార్యదర్శిగా కతారి నాగేంద్ర కుమార్ నియమితులయ్యారు. కెవి.సీతారామ్ స్థానంలో ఆయన నియమితులైయ్యారు. ఈమేరకు ఛాంబర్ సమావేశం ఛాంబర్ అధ్యక్షులు కారుమూరి నరసింహారావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. గతంలో ఈయన కోకోనట్ మర్చెంట్స్ అసోసియేషన్, రోటరీ క్లబ్ అధ్యక్షులుగా పనిచేశారు. నాగేంద్ర కుమార్ నియామకం పట్ల యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ గవర్నర్ పెనుమాక రామ్మోహన్, అధ్యక్షులు జక్కంపూడి మదన్, కార్యదర్శి వేరుకొండ దుర్గా ప్రసాద్, కోశాధికారి శిరిగినీడి నాగార్జున, వ్యవస్థాపకులు పోకల రాము, డైరెక్టర్ డాక్టర్ ముచ్చర్ల సంజయ్ హర్షం వ్యక్తం చేశారు.

నాగేంద్రకుమార్‌ను అభినందిస్తున్న సభ్యులు

మహిళల సమస్యలపై కృషి అభినందనీయం

ఐద్వా క్యాలెండర్ ఆవిష్కరణలో కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) 2025 క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ఐద్వా నిరంతరం ప్రజల సమస్యలపై, ముఖ్యంగా మహిళా సమస్యలపై పనిచేస్తుందని అభినందించారు. జిల్లాలో వివిధమైన మహిళల సమస్యలు ఉన్నా వారి దృష్టికి తీసుకురావచ్చని, పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఐద్వా క్యాలెండర్ రూపొందిస్తున్నామని, ఐద్వా 2025 కార్యక్రమాన్ని మహిళలకు ఉపయోగపడేలా మంచి భావాలతో తయారు చేశామని, మహిళల కష్టాలను, మహిళల అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తున్నామని అన్నారు. ప్రముఖులందరూ మహిళా సంఘాన్ని ఆదరించాలని, ఆదుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సహాయ కార్యదర్శి ఎస్.ఉదయ్ కుమారి, జిల్లా కోశాధికారి ఎస్.జయప్రభ, జిల్లా కమిటీ సభ్యులు బి.యశోద, డి.సరోజిని పాల్గొన్నారు.



ఐద్వా క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ఉచిత మెడికల్ క్యాంపులో 210 మందికి చికిత్స

పాలకొల్లు : యునైటెడ్ కావు ఇంటర్నేషనల్ సర్వీస్ క్లబ్ పాలకొల్లు, సబితా కాలేజ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో పాలకొల్లు టౌన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నుంచి ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ నారిన హర్ష, జనరల్ మెడిసిన్ డాక్టర్ కార్తిక్ వారి సేవలు అందించారు. 210 మంది ప్రజలకు వైద్య సేవలు అందించి, ఉచితంగా బిపి, షుగర్, ఇసిజి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ పెనుమాక రామ్మోహన్, కార్యదర్శి వేదుకొండ దుర్గాప్రసాద్, సిరిగినీడి నాగార్జున, కానూరి ప్రభాకర్, పోకల రాము, గంధం యేసు పాదం, క్రా నరసింహారావు, గుండుమోగుల వీరాస్వామి, సత్తినీడి రాజా పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి

అవగాహనా కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ

ప్రజాశక్తి - భీమవరం టౌన్

హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని, జరిమాన తప్పించుకోవడానికో, పోలీసుల కోసమో కాదని.. మీ కోసం, మీ భద్రత కోసం హెల్మెట్ ధరించాలని భీమవరం ట్రాఫిక్ సిఐ నారాయణమూర్తి అన్నారు. ఆదివారం శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం అంబేడ్కర్ సెంటర్లో హెల్మెట్ వాడకం పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నారాయణ మూర్తి మాట్లాడుతూ వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని, తద్వారా ప్రమాదాలు కొని తెచ్చుకుని, ఇటు వ్యక్తిగతంగా, అటు కుటుంబపరంగా ఇబ్బందులు తెచ్చుకోవద్దన్నారు. ఎస్ఐ ఘంషురీన్ మాట్లాడుతూ డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ ధరించకపోవడంతో రోడ్డు ప్రమాదాల్లో సంవత్సరానికి వందలాది మంది మృత్యువాత పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ హెల్మెట్ ధరించినంత మాత్రాన ప్రాణాలు పోవు అనే గ్యారంటీ ఏమీ లేదని కానీ, అది ఒక రక్షణ కవచంగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాగిత సురేంద్ర, దాలయ్య, కారుమూరి సత్యనారాయణ మూర్తి, భట్టిప్రోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మృతదేహం వివరాలుంటే తెలపండి : ఎస్ఐ

ప్రజాశక్తి - ఉండి

ఈనెల 19వ తేదీన సాయంత్రం 5 గంటలకు మండలంలోని యండగండి గ్రామంలో ఉన్న ముదునూరి రంగరాజు ఇంటికి చెక్క పెట్టెలో గుర్తు తెలియని మగ వ్యక్తి శవం దొరికిందని ఉండి ఎస్ఐ మహమ్మద్ నసీరుల్లా ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ ప్రకటనలో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి. ఆ వ్యక్తి వయస్సు సుమారు 30 నుంచి 40 సంవత్సరాలు ఉండవచ్చునని, ఎత్తు 5.8 అడుగులు, అతని ఒంటిమీద పొడుగు చేతుల నలుపు రంగు స్వెటర్, సగం చేతుల ఆకుపచ్చ రంగు టీ షర్ట్ ఉందన్నారు. నలుపు రంగు కలిగిన కట్ చేసిన ప్యాంట్ ఉందని, శవం కుళ్లిన స్థితిలో ఉందని వారు తెలిపారు. సుమారు ఈనెల 16, 17 తేదీల్లో చనిపోయి ఉండొచ్చని తాము భావిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ఈనెలలో 30 నుంచి 40 సంవత్సరాల వయస్సు కలిగిన మగవారు కనబడని వారు ఎవరైనా ఉంటే వారి వివరాలు ఉండి పోలీసు, ఆకివీడు సిఐ, భీమవరం డిఎస్‌పిలకు కింది ఫోన్ నంబర్స్‌కి 9154966497, 9440796648, 9154966508 తెలియజేయవలసిందిగా కోరడమైందని వారు ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజా చైతన్యమే రాజ్యాంగానికి రక్ష

తణుకు: రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన పాలకులే రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని, రాజ్యాంగానికి రక్షకులుగా ఉండాల్సిన న్యాయమూర్తులు దానికి విరుద్ధంగా తీర్పులు, ప్రకటనలు చేస్తున్న పరిస్థితుల్లో పౌర సమాజ సంస్థలు కల్పించే ప్రజా చైతన్యమే రాజ్యాంగానికి రక్షణ కవచం అవుతుందని మాజీ పార్లమెంట్ సభ్యులు, రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక సురాజ్య భవనంలో పౌర సంస్థల, ప్రజా సంఘాల సదస్సు తణుకు రాజ్యాంగ ప్రచారవేదిక సమన్వయకర్త డివివిఎస్ వర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని పౌర సంస్థలకు, ప్రజా సంఘాలకు విజ్ఞప్తి చేశారు. విశ్రాంత ఐఎఎస్ బండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా రిపబ్లిక్ భావన ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పివి ప్రతాప్, ఎఐటియుసి నాయకులు కోనాల భీమారావు, సామాజిక న్యాయపోరాట సమితి వ్యవస్థాపకులు పి.మురళీకుమార్ పాల్గొన్నారు.

బాధితులు, విద్యార్థులకు ఆర్థిక సాయం

మొగల్తూరు : కరికాల సంఘస్థులకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని శ్రీశైలంలో ఉన్న భ్రమరాంబ సమేత మల్లికార్జున కరికాల సత్ర ప్రధాన కార్యదర్శి, మొగల్తూరు గ్రామానికి చెందిన కరేళ్ల ఎస్‌పి ఎన్.ముక్తేశ్వరరావు అన్నారు. మండల కేంద్రం మొగల్తూరులోని కర్రల వీరభద్రరావు నివాసంలో ఆదివారం శ్రీశైలంలో ఉన్న కరికాల సత్ర అధ్యక్షులు కామాడి లక్ష్మణరావు ప్రోత్సాహంతో విద్యార్థులకు, అనారోగ్య బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ముక్తేశ్వరరావు మాట్లాడుతూ సంఘస్తులకు అండగా వారి అభివృద్ధికి తాము ఎప్పుడూ తోడుంటామన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, మెడిసిన్, పీజీ చేస్తున్న మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్ రూపంలో డిగ్రీ విద్యార్థులకు రూ.5 వేలు, బీటెక్ వారికి రూ.8 వేలు, మెడికల్ విద్యార్థులకు రూ.25 వేలు చొప్పున చెక్కు రూపంలో 20 మంది విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న పదిమందికి రూ.5 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కరెళ్ల బాబు వీరభద్ర ప్రసాద్, బి.మల్లికార్జున రావు, పినిశెట్టి మల్లికార్జున రావు పాల్గొన్నారు.

18 కాసుల బంగారం చోరీ

సన్నిహితుడే దొంగ

భీమవరం టౌన్ : ఒక మహిళను నమ్మించి, ఆమె ఇంట్లో లేని సమయం చూసి బంగారం, డబ్బులు దోచుకున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి అతను వద్దనుంచి 18 కాసుల బంగారాన్ని రికవరీ చేసినట్లు టూ టౌన్ సిఐ ఖాళీ చరణ్ తెలిపారు. ఆదివారం స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వివరాలు వెల్లడించారు. మండలంలోని ఎల్‌విఎన్ పురం గ్రామానికి చెందిన వీరవల్లి కృష్ణమోహన్ భీమవరంలో బలముడి మేకవారి వీధి ప్రాంతానికి చెందిన ఒక మహిళతో సన్నిహితంగా ఉంటున్నాడు. దీంతో మహిళ వ్యక్తిగత పనిమీద హైదరాబాద్ వెళ్లటంతో, అదే అదునుగా చూసుకున్న కృష్ణమోహన్ ఆమె ఇంట్లోకి ప్రవేశించి, బీరువా బద్దలు కొట్టి, బీరువాలో ఉన్న బంగారంతో పాటు రూ.లక్షా 50 వేలు నగదు దోచుకున్నాడు. దీంతో హైదరాబాద్ నుంచి తిరిగి వచ్చిన మహిళ స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కృష్ణమోహన్ అందరిలాగే ఆమె ఇంటికి వచ్చి తనకేమీ తెలియనట్టు వ్యవహరిస్తూ వచ్చాడు. అయితే విచారణలో కృష్ణమోహన్ దొంగని గుర్తించిన పోలీసులు శనివారం రాత్రి పాత బస్టాండ్‌లో ఉండగా అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 18 కాసుల బంగారం రికవరీ చేశారు.

న్యూ చంద్రిక రెస్టారెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - కాళ్ల

న్యూ చంద్రిక రెస్టారెంట్ అధినేత కడలి ప్రదీప్ నూతన వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకివీడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ గోకరాజు వెంకట శివరామరాజు, ప్రముఖ పారిశ్రామికవేత్త మంతెన పెద నరసింహారాజులు పేర్కొన్నారు. జువ్వలపాలెం రాష్ట్ర రహదారి పక్కన మండలకేంద్రమైన కాళ్లలో నూతనంగా ఏర్పాటుచేసిన న్యూ చంద్రిక రెస్టారెంట్ అండ్ డాబాను ఆకివీడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ గోకరాజు వెంకట శివరామరాజు, ప్రముఖ పారిశ్రామికవేత్త మంతెన పెద నరసింహారాజులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెస్టారెంట్ ఏర్పాటు చేయటంతో దూర ప్రాంతాలకు వెళ్లే వారికి మంచి ఆహారంతో పాటు ఆహ్లాదాన్ని అందిస్తుందన్నారు. ఫ్యామిలీ కస్టమర్లకు అనుకూలంగా ఉండేలా ఇక్కడ అన్ని సౌకర్యాలూ ఏర్పాటు చేశారన్నారు. రెస్టారెంట్ నిర్వాహకులు కడలి దుర్గా ప్రదీప్ మాట్లాడుతూ తమ రెస్టారెంట్లో నాణ్యమైన ఆహారాన్ని కస్టమర్లకు అభిరుచులకు అనుగుణంగా తయారుచేసి అందిస్తామన్నారు. వెజ్, నాన్‌వెజ్ వంటకాలతో పాటు బిర్యానీ ఐటమ్స్, ఫ్రైడ్ రైస్, డ్రై ఐటమ్స్, పుల్కా, బట్టర్ నాన్, తందూరి అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆరేటి వెంకటరత్నప్రసాద్, కర్రెడ్డి శ్రీనివాసరావు, అడ్డాల శివరామరాజు, ఉండి డిసి కమిటీ ఛైర్మన్ తోట ఫణిబాబు, టిడిపి మండల అధ్యక్షులు గుండాబత్తుల వెంకట నాగేశ్వరరావు, మందలపాటి చంద్రశేఖర్, ఏరుబండి రామాంజనేయులు పాల్గొన్నారు.

న్యూ చంద్రిక రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న వెంకటరామరాజు

పాలకొల్లు ఛాంబర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్‌గా సీతారామరాజు

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు ఛాంబర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌గా కనుమూరు వెంకట సీతారామ రాజు నియమితులయ్యారు. ఆదివారం ఛాంబర్ కళాశాల ఆవరణలో ఛాంబర్ అధ్యక్షుడు కారుమూరి నరసింహారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. సీతారామరాజు పేరును చాంబర్ అధ్యక్షులు ప్రతిపాదించారు. దీంతో సీతారామరాజు ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఇటీవల సెక్రటరీగా పనిచేస్తున్న కలిదిండి రామరాజు ఆకస్మిక మృతితో ఈ నియామకం జరిగింది. ఛాంబర్స్ సంస్థల పురోభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని ఆయన చెప్పారు.



సీతారామరాజును సత్కరిస్తున్న పలువురు

దస్తావేజు పోయినవి

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం గ్రామం, డోర్‌నెం.3-31/2కు చెందిన చల్లపల్లి నాగ పట్టియ్య, S/o.చల్లపల్లి రత్నాచారి అను నాయొక్క ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. ది.19-03-2014 సం॥రం తేది నాటి ద.నెం.784/2014 మరియు ది.13-06-2012 సం॥ తేదీ నాటి ద.నెం.2285/2012 గల రెండు లింకు దస్తావేజులును ది.11-12-2024 తేదీన ఒక కవరులో పెట్టుకుని నా ఇంటి వద్ద నుండి విస్సాకోడేరు వెళ్తుండగా మార్గమధ్యలో జారి పడిపోయినవి. ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

చల్లపల్లి నాగపట్టియ్య, S/o.చల్లపల్లి రత్నాచారి,
డోరునెం.3-31/2, పెన్నాడ అగ్రహారం,
పాలకోడేరు మండలం, ప.గో.జిల్లా.

PUBLIC NOTICE

This Public Notice is given on the instructions of my client Sidda Jayaraju, S/o.Satyanarayana, R/o.D.No.4-24, Near Subbarayadu Temple, Undrajavaram (V) & (M), E.G.Dist., AP. as follows

My Client Lost the Regd. Documets i.e., Regd. will dated 24-09-199 Doc.No.186/BK3 of Tanuku S.R.O. and Regd. Sale deed Doc.No.1709/1995 dated 04-07-1995 of Tanuku S.R.O. While he was travelling to Tanuku. Therefore this public Notice is issued to all that any body was in the Possession of the said Original document they shall come forward with documentary proof with in 7 days from date of this notice to under signed, else of shall be deemed that there are no claims (or) objections over the Scheduled property and the transactions will be proceed with

Pamm V.Naga Veera Bharan
Advocate, Tadepalligudem
Cell:7702311197

దస్తావేజు పోయినది

నా క్లయింటు శ్రీ సిద్దా సత్యనారాయణ గారి కుమారుడు సిద్దా జయరాజు తరుపున ఇచ్చు ప్రకటన వివరములు : మా క్లయింటు గతంలో తన యొక్క డాక్యుమెంట్‌లు అనగా రిజిష్టర్డ్ వీలునామా డాక్యుమెంట్ నెంబరు 186/B.K3 ది.24-09-1990 మరియు రిజిష్టర్డ్ స్థిర ఆస్తి క్రయ పత్రం డాక్యుమెంట్ నెంబరు 1709/1975 ది.04-07-1995లను తన స్వగృహము ఉండ్రాజవరం నుంచి తణుకు తీసుకొని వెళు తుండగా పోగొట్టుకొనియున్నారు. కావున ఆ డాక్యుమెంట్స్ ఎవరికి అయిన దొరికిన యెడల మా క్లయింటుకు అందచేయగలరు.

పమ్మి.వి.నాగవీరభద్రుడు	క్లయింట్ అడ్రస్సు
అడ్వకేట్	**సిద్దా జయరాజు**
తాడేపల్లిగూడెం	S/o.సత్యనారాయణ
సెల్: 7702311197	డోరునెం.4-24,
	ఉండ్రాజవరం గ్రామం,
	ఉండ్రాజవరం మం., తూ.గో.జిల్లా.

మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు నందు

ఎఫ్.డి.ఐ.ఎ.నెం.1/2004

ఓ.యస్.నెం.51/2015

Between:
మండ వివేకానంద ...పిటీషనరు/వాది
మరియు
ఎరుబండి వెంకట సుబ్బలక్ష్మి వగైరా ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు
రెస్పాండెంట్లు 3 టు 9 :
3.చల్లా సుజాత, భర్త కృపావంత్, డోరునెం.4-202, చాగంటి వారి మెరక, లక్ష్మణేశ్వరం, నర్సాపురం.
4.కందుల అనిత, భర్త సుభాష్, 21వ వార్డు, పీచుపాలెం, నర్సాపురం.
5.వలవల ఉషాశ్రీ, తండ్రి ప్రభాకరరావు, 21వ వార్డు, పీచుపాలెం, నర్సాపురం.
6.వలవల కుమారి, తండ్రి ప్రభాకరరావు, 21వ వార్డు, పీచుపాలెం, నర్సాపురం.
7.వలవల హనీష్, తండ్రి ప్రభాకరరావు, 21వ వార్డు, పీచుపాలెం, నర్సాపురం.
8.పచ్చా రామకృష్ణ, తండ్రి సుబ్రహ్మణ్యం, డో.నెం.8-2-6/9-1, ప్రశాంతి స్ట్రీట్, నర్సయ్య అగ్రహారం, భీమవరం.
9.మండ సునీల్ మూర్తి, తండ్రి పచ్చా రామకృష్ణ, డో.నెం.8-2-6/9-1, ప్రశాంతి స్ట్రీట్, నర్సయ్య అగ్రహారం, భీమవరం.

పై నెంబరు పిటిషనర్ మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి ఫైలులో O.S.No.51/2015 ప్రిలిమినరీ డిక్రీ ప్రకారం ఫైనల్ డిక్రీ ఇప్పించవలసినదిగా కోరుచు ఎఫ్.డి.ఐ.ఎ.నెం. 1/2024రున పైకోర్టు వారి ఎదుట పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ నందు మీకు నోటీసులు ఎన్నిమార్లు పంపించిననూ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నందున పై నెంబరు గ్రంథములో మీపై పేపర్ ప్రకటన ద్వారా నోటీసు అమలు చేయుటకు కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. సదరు గ్రంథములో మీరు **10-01-2025** తేది ఉదయం గం.10.30 ని॥ల నుండి స్వయముగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలియజేసుకొనుటకు వాయిదా వేసినారు. కావున మీరు ఆరోజున హాజరై అభ్యంతరములు తెలియజేసుకొనవలెనన్ని లేనిచో సదరు పిటిషన్ మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

సరిపల్లి రామ సత్తయ్య
నర్సాపురం అడ్వకేట్
ది.22-12-2024 సెల్: 9848837555

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా.

E.P.No.21/2022 in

O.S.No.106/2021

Between:
M/s.చరణ్ తేజ ట్రేడర్స్,
Rep. by Proprietor Ch.చరణ్ తేజ ...DHr
And
1.M/s.పవన్ సాయి ఫిష్ ఫీడ్స్,
Rep. by Proprietor. GNV.సత్యనారాయణ
2.GNV.సత్యనారాయణ ...JDRr's
Substitute Service Against JDr's 1 & 2:
1.M/s.పవన్ సాయి ఫిష్ ఫీడ్స్, Rep. by Proprietor. GNV.సత్యనారాయణ, డోరునెం.20-96, శాంతి కాంప్లెక్స్, పి.పి.రోడ్, ఆకివీడు గ్రామం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
2. GNV.సత్యనారాయణ, S/o.గంగరాజు, Proprietor పిఎస్ సాయి ఫిష్ ఫీడ్స్, డోరునెం.20-96, శాంతి కాంప్లెక్స్, పి.పి.రోడ్, ఆకివీడు గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

పై నెంబరు EP లో Sale నోటీసు అమలు నిమిత్తము డిహెచ్ఆర్ మీకు అనగా జెడిఆర్స్'S 1 & 2 కు పై కోర్టు నుండి మీకు ఎన్నిసార్లు నోటీసులు మీకు పంపినప్పటికి మీరు వుద్దేశ్యపూర్వకముగా Sale నోటీసులను తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నందున, పై నెంబర్ EP లో మీకు నోటీసు అమలు నిమిత్తం ఈ పత్రికా ప్రకటన ద్వారా అమలు చేసే విధంగా ఆర్డరు పొందియున్నారు. అందుపై మీ తరపున వాదనను, కౌంటర్ వగైరాలు దాఖలు చేసుకొనుటకు లేదా వినిపించుకొనుటకు మీ హాజరు నిమిత్తం స్వయముగా కానీ సంపూర్ణముగా సంజాయిషీ పొంది అన్ని ప్రశ్నలకు వుత్తరములు చెప్పకూడిన ప్లీడర్ గారి ద్వారా కానీ అటులనే మీ అనుమతి పొందిన ఒక వ్యక్తి ద్వారా గాని సదరు Sale నోటీసు అమలు పై ప్రత్యుత్తరములు చెప్పగలందుకు పై కేసును ది.2025 సం జనవరి నెల 03వ తేదీ ఉదయం 10.30 గంటలకు (ది.03-01-2025) ఈ కోర్టులో హాజరగుటకున్ను ఆ రోజున Sale నోటీసును మీపై ఎందుకు అమలు చేయకూడదో వుదహరిస్తూ శ్రీకోర్టు వార్కి కౌంటర్ వగైరాలు దాఖల చేయు నిమిత్తం కేసును వాయిదా వేసినందున మీకు తెలియచేయడమైనది. పైన చెప్పబడ్డ దినమందు మీరు హాజరు కాకుండా తప్పి పోయిన యెడల మీ పరోక్షమందు వాజ్యమును విమర్శ చేసి తీర్మానించడమగునని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 03-01-2025

దశిక మురలీకృష్ణ, కరుటూరి రామకృష్ణ
అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం.
సెల్: 7386335599
ఎ.బాలరాజు, అడ్వకేట్, తణుకు.
సెల్: 9493955405

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 121/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
వెలగన నాగమణి అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వెలగన నాగమణి, W/o. సత్యనారాయణ, డోర్ నెం. 4-402, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల అశ్వనికుమార్, S/o. భాస్కరరావు, డోర్ నెం. 4-65, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 26-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 315/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
పజ్జూరి వీరమణి అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: పజ్జూరి వీరమణి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 4-75, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల అశ్వనికుమార్, S/o. భాస్కరరావు, డోర్ నెం. 4-65, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 26-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 96/2020

బిట్వీన్:
కొండేటి జాకబ్ -వాది
అండ్
యింటి గంగాభవాని ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
యింటి గంగాభవాని, W/o. (లేటు) వెంకటేశ్వరరావు, H/o పాపిడి నాగరాజు, గుత్తులవారిపేట, 28వ వార్డు, పాతకాలువగట్టు రోడ్డు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది కొండేటి జాకబ్ గారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 26-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 303/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
పజ్జూరి రాంబాబు అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: పజ్జూరి రాంబాబు, S/o. కోటేశ్వరరావు, డోర్ నెం. 2-95, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: పజ్జూరి వీరమణి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 2-95, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 26-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 27/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
ఆరేపల్లి లక్ష్మీ మంగతాయారు అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: ఆరేపల్లి లక్ష్మీ మంగతాయారు, W/o. చినవెంకటరత్నం, డోర్ నెం. 3-125, 4వ బ్లాకు, గగ్గిపర్రు, అడవిపాలెం H/o కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: బోళ్ళ సుబ్రహ్మణ్యం, S/o. మాధవరావు, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 26-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

కంకర గుట్టను ఢీకొన్న బైక్

వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - పెనుమంట్ర

మండలంలోని భట్లమగటూరు శివారు శ్రీరామాపురం వద్ద శనివారం అర్ధరాత్రి కంకర గుట్టను ఢీకొని ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ మార్గంలో గోతులు పూడ్చడం వంటి మరమ్మతుల నిమిత్తం రోడ్డుపై కంకర గుట్ట వేసి ఎటువంటి ఇండికేటర్ పెట్టకపోవడంతో శనివారం రాత్రి సుమారు 11:30 నిమిషాల సమయంలో వీరవాసరం మండలం అండళూరు గ్రామానికి చెందిన బండి ముత్యాలరావు(48) తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. మండలంలోని మార్టేరు గ్రామంలో చికెన్ పకోడి సెంటర్‌లో పని ముగించుకుని ఇంటికి వెళుచుండగా రోడ్డుపై ఉన్న కంకర గుట్టపై మోటార్ సైకిల్‌తో పడిపోయి, తలకు తీవ్రగాయమై, అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న ఇద్దరు యువకులు స్పందించి పెనుమంట్ర 108 అత్యవసర వాహనానికి సమాచారం అందించగా సమాచారం అందుకున్న మెడికల్ టెక్నీషియన్ బాలకృష్ణ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న క్షతగాత్రునికి పైలట్ బ్రాహ్మజీ సహకారంతో ప్రథమ చికిత్స అందించి, మెరుగైన చికిత్స నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్అండ్‌బి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం : ఈ మధ్యకాలంలో ఆర్ అండ్ బి అధికారులు, రోడ్డు రిపేర్ల పనుల కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల బ్రాహ్మణ చెర్వు వద్ద జరిగిన ప్రమాదంలో ఒకరి ప్రాణం గాల్లో కలిసిపోగా, తరువాత జరిగిన ప్రమాదాల్లో చాలా మంది గాయాల పాలు కావడం జరిగింది. అయినా సంబంధిత అధికారులలో చలనం రాకపోవడం బాధాకరం. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 305/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
పజ్జూరి రమేష్ అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: పజ్జూరి రమేష్, S/o. మల్లేశ్వరరావు, డోర్ నెం. 5-23, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: పజ్జూరి మోహనరాణి, W/o. రమేష్, డోర్ నెం. 5-23, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 26-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 237/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
బొర్రా గీతారాణి అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: బొర్రా గీతారాణి, W/o. ప్రకాశరావు, డోర్ నెం. 18-4-1, 19వ బ్లాకు, పాలకొల్లు మునిసిపాలిటీ, బంగారువారి చెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.
D-2: వేముల వర్ధనరావు, S/o. చిరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 26-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 347/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
కట్టా రాజరాజేశ్వరి అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: కట్టా రాజరాజేశ్వరి, W/o. మురళి, డోర్ నెం. 5-104, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల అశ్వనికుమార్, S/o. భాస్కరరావు, డోర్ నెం. 4-65, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 26-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 325/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
పితాని లక్ష్మి అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: పితాని లక్ష్మి, W/o. గాంధీ, డోర్ నెం. 3-75, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల సూర్యవంశీధర్, S/o. చంద్రశేఖర్, డోర్ నెం. 4-109, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 27-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514